మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మొక్కల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి

**-జెడ్పీ సీఈవో ఎల్లయ్య**

**కొల్చారం, మార్చి 21 ప్రభాతవార్త :** మొక్కల పెంపకంపై పంచా యతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని జెడ్పీ సీఈవో ఎల్లయ్య అన్నారు. గురువారం కొల్చారంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని జెడ్పీ సీఈవో ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు నిర్వహిస్తున్న సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అలాగే నర్సరీల్లో, రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ఎల్లయ్యను మండల పరిషత్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటిండెంట్ విఠల్ నాయక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మోసం చేశాడని ప్రియుడి ఇంటి ఎదుట బాధితురాలి ధర్నా

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** ప్రేమించి మోసం చేశాడని ప్రియుని ఇంటి ఎదుట బాధిత మహిళ ధర్నాకు దిగిన సంఘటన సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు ఇమాంబాద్‌లో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గొడుగు గణేష్, అంబిగల్ల స్వాతి కొంత కాలంగా ప్రేమలో పడ్డారు. గణేష్ అమ్మాయిని శారీరకంగా వాడుకొని గర్భవతిని చేసి తనకు సంబంధం లేదని మొండికేయడంతో బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కోర్టులో ఉండగానే నిందితుడు తండ్రి అయ్యాడు. అడశిశువుకు జన్మనిచ్చింది. డిఎన్ఏ టెస్టుల అన్ని పూర్తి అయిన తర్వాత అ శిశువుకు తండ్రి అతనే అని రుజువు అయింది. ఈ క్రమంలో వివాహం చేసుకోమని అడిగితే ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తనకు శిశువుకు అధారం చూపించాలని బాధితురాలు నిందితుని ఇంటి ముందు ధర్నాకు దిగింది. పోలీసులు జోక్యం చేసుకొని పెద్దల సమక్షంలో మాట్లాడుకోమని గత వారం చెప్పి పంపించారు. పెద్దలు స్పందించకపోవడంతో తిరిగి మహిళా సంఘాల సహకారంతో కుటుంబ సభ్యులతో కలిసి బాధితురాలు గణేష్ ఇంటి ఎదుట అందోళనకు దిగింది.



సుధీర్‌బాబుకు జ్ఞాపికను అందచేస్తున్న జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మల్టీ జోన్-2 ఐజిపి సుధీర్‌బాబు**

**సంగారెడ్డి టౌన్, మార్చి 21, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మల్టీ జోన్-2 ఐజిపి సుధీర్‌బాబు అన్నారు. సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించగా పోలీసుల గౌరవ వందనాన్నిన స్వీకరించారు. కార్యాలయ ఆవరణ, పోలీసు పరేడ్ గ్రౌండ్, మోటర్ వెహికల్ సెక్షన్, నూతనంగా ప్రారంభించిన పోలీసు క్యాంటీన్, వాటర్ ప్లాంట్లలను ఐజిపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ డబ్బు, మద్యం అక్రమంగా రవాణా కాకుండా చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద సిసి కెమెరాలను చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, జిల్లా కేంద్రం నుంచి అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ప్రజల ఎన్నికల నియమావళిని ఉల్లంగించి, ఇతరుల మనోభావాలను దెబ్బతినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై, వాట్సప్ గ్రూపలలో మెస్సేజ్‌లు ఫార్వడ్ చేసిన వారిపై, గ్రూప్‌అడ్మిన్‌లపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసు అధికారులు సమస్యలపై త్వర గా స్పందిస్తే నేరతీవ్రతను తగ్గించవచ్చన్నారు. సిబ్బంది హెడ్ క్వార్టర్‌ను వదిలి వెళ్లరాదని, రౌండ్ ద క్లాక్‌గా అందుబాటులో ఉండాలని ఐజి సుధీర్‌బాబు సూచించారు.

## వైభవంగా కొనసాగుతున్న 54వ వార్షిక బ్రహ్మోత్సవాలు



లక్ష పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పారుపల్లి వీధిలోగల పాత వెంకటేశ్వర స్వామి ఆలయ 54వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నాల్గో రోజు గురువారం ఉయదం సుదర్శన లక్ష్మీ నారసింహ హోమము, మహా పూర్ణాహుతి, కలశ ప్రోక్షన, అశీర్వచనం, లక్షపుష్పార్చన పూజా, అన్న పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి అధ్వర్య ంలో భక్తులకు అన్నదానం చేశారు. తిరువీధుల్లో స్వా మి శ్రీ భూనీలా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అలయ పాలక మండలి గౌరవాధ్యక్షులు గంప శ్రీనివాస్, అధ్యక్షులు నవీన్, కార్యకలాపాల అధ్యక్షులు పుల్లూరి శివకుమార్, యాద శ్రీనివాస్,కొర్తివాడ శ్రీనివాస్, అర్వపల్లి గౌరీశంకర్, మరియాల వీరేశం, గంప కృష్ణమూర్తి, ప్రవీణ్, మహేష్, సంతోష్, రాజేంద్రప్రసాద్, శ్రవణ్, శశాంక్, మొనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్.. విస్తృతంగా వాహనాల తనిఖీ...



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 21 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీలను అధికారులు విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ అధికారి వినోద్‌కుమార్ గుమ్మడిదల టోల్‌గేట్‌వద్ద రహదారిపై తనిఖీలు చేసి రూ. 50 వేల కంటే ఎక్కువ నగదును అత్యవసరం ఉంటేనే తీసుకెళ్లాలని, అక్రమ మద్యాన్ని తరలించకూడదన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రణాళిక పూర్తియిందని, పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలో 9 ఎస్‌ఎస్‌టీ బృందాలు, అలాగే 8 ఎఫ్‌ఎస్‌టీ బృందాలు మూడు షిఫ్టులుగా అధికారుల ఆదేశానుసారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది చెన్నయ్యగౌడ్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందజేత

**చిన్నశంకరంపేట,మార్చి 21,ప్రభాతవార్త:** మండల పరిధి తుర్కల మాందాపూర్ తండాకు చెందిన లకావత్ పద్మాబాయి, శ్రీను నాయక్‌ల కూతురు మున్ని వివాహం గురువారం జరుగగా పెంట్యా నాయక్, అశోక్ నాయక్, నరేష్ నాయక్, సుమన్ నాయక్, రవి నాయక్, నరేందర్ నాయక్, విలాస్ నాయక్‌లు కుటుంబసభ్యులకు అందించారు.

## ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

**-మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

**పాపన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బులు పంపిణీకాకుండా ఎస్‌ఎస్‌టిటీం సభ్యులు ప్రతి వాహనాన్ని విధిగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజన సూచించారు. గురువారం మండల పరిధిలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టులను ఆర్డీఓ రమాదేవితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ఎస్‌టి టీంసభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. చెక్ పోస్టు వద్ద 24 గంటల పాటు సిసి కెమెరాలు పని చేసేలా చూడాలని సూచించారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా

## నిఘా బృందాలు పకడ్బంధీగా విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో వెంటనే జిల్లాలో ఏర్పాటు చేసిన నిఘా బృందాలు అన్ని పూర్తిసా ్థయిలో విధులో చేరా లని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అదేశిం చారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసిసి, ఎక్స్పెండిచర్ పరిశీలకు బృందా లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సంఘం, రాష్ట్ర అధికారులు జిల్లా స్థాయిలో నిఘా బృ ందాల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. గత శాసనసభ ఎన్ని కల మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు, కోడ్ ఉల్లంఘన జరగకుండా నిఘా బృందాలు పకడ్బంధీగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం ప్రభుత్వ, పబ్లిక్, ప్రైవేటు స్థలలాలో ఏర్పాటు చేసిన అన్ని రకాల ప్రచార హోర్డింగులు, ఫ్లెక్సీలు, పోస్టర్లు పూర్తిగా తొలిగించా లన్నారు. నిఘా బృందాల పనితీరుపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పని చేయాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తమవెంట తీసుకవెళ్తే వాటికి సరైన పత్రాలు చూపిం చాలని లేనియెడల సీజ్ చేయాలన్నారు. సీజ్ చేసిన నగదు రూ.10 లక్షలలోపు ఉంటే జిల్లా ఖజాన కార్యాలయంలో అందజేయాలని రూ.10 లక్షలు దాటితే ఇన్‌కాం టాక్స్ నోడల్ అఫీసర్‌కు అందజేయలన్నారు. సీ-విజిల్‌యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లిక్కర్ సరఫరా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో 8 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని నిఘా బృందాల పనితీరును కంట్రోల్ రూమ్ నుంచి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సభలకు, సమావేశాలకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి పది గంటల వరకే అనుమతి ఉందన్నారు. శిక్షణ కార్యక్రమంలో రెవెన్యూ,పోలీసు అధికారులు గరిమా అగర్వాల్, మల్లారెడ్డి, నాగరాజమ్మ, సదానందం,




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ గిరిధర్‌రెడ్డి

## సిఎంను కలిసిన ఎఫ్‌డిసి చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ఎఫ్‌డిసి చైర్మన్‌గా నియామకమైన ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు. రాష్ట్ర ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి సిఎం నివాసానికి చేరుకుని సిఎంకు పూలబొకేను తనను చైర్మన్‌గా నియమించినందుకు గిరిధర్‌రెడ్డి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న హ్యూమానిటిస్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ పార్థసారథి

## వాతవారణ మార్పు ఎన్నికల ప్రచారాంశం కావాలి

**పటాన్‌చెరు, మార్చి 21,ప్రభాతవార్త:** మానవ ప్రేరేపిత వాతవరణ మార్పుల వల్ల ప్రకృతిలో ప్రమాదకరమైన మార్పులు సంభవిస్తున్నాయని, అది ఎన్నికల ప్రచారాంశం కావాలని ఐఐటీ బొంబాయిలోని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ డి.పార్థసారథి అభిలషించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు, ప్రజా సమూహాలు, ఎన్నికలు అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను, కష్టాలను ఎన్నికల సమస్యగా సాధారణ ప్రజలు ఎందుకు లేవనెత్తడం లేదో అర్థం చేసుకోవాడానికి ఈ చర్చ కొనసాగించారు. యువతలో వాతావరణంపై అవగాహనను పెంచే సందర్భంలో వాతావరణ న్యాయం యొక్క అర్థం, ఆవశ్యకతపై డాక్టర్ పార్థసారథి అవగాహన కల్పించారు. ప్రపంచ సహకారం, ప్రాంతీయ ఒప్పందాలు, స్థానిక క్రియాశీలతను ప్రోత్సహించడంపై దృష్టి సారించే కొత్త విధానాన్ని ఆయన ప్రతిపాదించారు. ప్రస్తుతం నిపుణుల చర్చలు, శాస్త్రీయ చర్చలకు పరిమితమైన రోజువారి సంభాషణలో వాతావరణ మార్పులకు భాగం చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. తొలుత, జీఎస్ఏహెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోప్మాన్ జోస్ అతిధిని ఆహ్వానించి, సత్కరించారు. సోషియాలజీ విభాగం సమన్వయ కర్త డాక్టర్ అవినాష్ అతిధి, స్వాగతించగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రోమా భట్టాచార్య నందన సమర్పణ చేశారు. సామాజిక, పర్యావరణ సమస్యలను ఎత్తిచూపి, సానుకూల మార్పును తీసుకురావడానికి నిపుణులను ఒకచోట చేర్చి, ఆయా అంశాలపై చర్చలను జీఎస్ హెచ్ఎస్ నిర్వహిస్తుందని వారు తెలిపారు.

### అమ్మ ఆదర్శ పాఠశాలలో

## నూతన అకౌంట్లను తెరిపించాలి

**-జిల్లా సెక్టోరియల్ అధికారిణి జ్యోతి**

**కౌడిపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొత్త అకౌంట్లను తెరిపించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి జ్యోతి పేర్కొన్నారు. గురువారం ఆమె మండల వనరుల కేం ( దాన్ని ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ముందుగా కేంద్రంలో గల పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుదూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరు యూడిఐఎస్ఈ ప్లస్ లో విద్యార్థుల వివరాలను సరి చూసుకోవడం, అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించిన అన్ని పాఠశాలలో నూతన బ్యాంక్ అకౌంట్లను తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈమెతో పాటు ఎంఐఎస్ కోఆర్డి నేటర్, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

### సంగాయిపేట తండాలో

## నూతన పోలింగ్ బూత్ ఏర్పాటు

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం, మార్చి 21 ప్రభాతవార్త:** పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కొల్చారం మండలంలోని సంగాయిపేట గిరిజన తండాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూత్‌ను స్థానిక తహశీల్దార్ గఫార్ మియా, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డిలతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. పోలింగ్‌బూత్ ఏర్పాటుచేసే పాఠశాల భవనానికి మెట్ల నిర్మాణం తోపాటు ర్యాంపు నిర్మాణం, అలాగే విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తండాలో పోలింగ్‌బూత్ లేకపోవడం వల్ల తండా వాసులు సంగాయిపేట గ్రామానికి వెళ్లి ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వారని, తండా వాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నూతనంగా పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పురె ప్రభాకర్ మాట్లాడుతూ తండాలో పోలింగ్ బూత్ లేక నాలుగు కిలోమీటర్లు కాలినడకన వచ్చిన సంగాయిపేట గ్రామంలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వారని, నూతనంగా పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ గఫార్ మియా, ఆర్ఐ ప్రభాకర్, ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, వైద్యాధికారి హర్షిత ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా వైద్యాధికారులు పనిచేయాలి

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం, మార్చి21 ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా వైద్యాధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కొల్చారం మండలంలోని రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా సిబ్బంది విధి నిర్వహణను, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారి హర్షితను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, చికిత్సలకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగేలా చూడాలని, ఏఎన్ఎంలు ఆశావర్కర్లతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటిప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భవతుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హర్షిత, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ గఫార్ మియా, ఆర్ఐ ప్రభాకర్, ఎంపీడీవో లక్ష్మీనర్సింలు తదితరులు ఉన్నారు.



మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న దృశ్యం

## హైనా దాడిలో 12 గొర్రెలు మృతి

**చేర్యాల(మద్దూరు), మార్చి 21, ప్రభాతవార్త :** మద్దూరు మండల పరిధిలోని లద్దనూర్ గ్రామంలో గొర్రెల మందపై హైనా దాడిచేయడంతో 12 గొర్రెలు మృతిచెందగా 6 గొర్రెలు గాయపడిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. అదే గ్రామానికి చెందిన గెల్ల కొమురయ్య వ్యవసాయ పొలం వద్ద గొర్రెలను ఉంచగా హైనా దాడిచేసి 12 గొర్రెలను చంపడంతోపాటు 6 గొర్రెలను గాయపర్చింది.కాగా సంఘటన స్థలాన్ని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా బాధితుని పరామర్శించి ఓదార్చారు. అటవీ, పశుసంవర్ధక, రెవెన్యూ అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని అదుకోవాలన్నారు. అయన వెంట అటవీశాఖ రేంజ్, బీట్ అఫీసర్, అర్ఐ గొడుగు రమేష్, మండల పశుసంవర్ధకశాఖ అధికారి హరికిషన్, ఎంపిటిసి గుజ్జుక సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మామిండ్ల ఐలయ్యయాదవ్ ఉన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

**వెల్దుర్తి, మార్చి21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామాయపల్లి గ్రామంలో ఒక వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబీకులు, పోలీసుల కథనం ప్రకారం... రామాయపల్లి గ్రామానికి చెందిన అరిగె కుమార్(43) తల్లితో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఊరు చివరగల ఒక గుడిసెలో అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉన్నాడు. ఈ విషయమై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా గురువారం ఉదయం ఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ నవతాగౌడ్ ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీమ్‌తో వివరాలు సేకరించారు. వివాహం అయినప్పటికీ పది సంవత్సరాల నుండి భార్య వారి అమ్మవారి ఇంటికి వెళ్లిపోయిందని, అప్పటినుండి తల్లితోకలిసి ఉన్న వ్యవసాయాన్ని చూసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. మృతుడి బంధువు అరిగె శ్రీహరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుమార్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## విష ప్రయోగంతో పాడి గేదెలు మృతి

**రైతు ఫిర్యాదుతో కేసు నమోదు...**

**అక్కన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన రైతు మట్టెల కనుకయ్యకు సంబందించిన రెండు పాడి గేదేలపై గుర్తు తెలియని వ్యక్తులు విషప్రయోగం చేసి వాటి మృతికి కారణమయ్యారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తాంద్ర వివేక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో పశువులు తాగే కుడితిలో విషగుళికలు కలవడంతోనే అవి మృతిచెందినట్లు చెప్పారు.పశువైద్యాధికారి విజయ్ భార్గవ్ చేత మృతి చెందిన పశువులకు పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## బెల్ట్ షాపుపై దాడి.. మద్యం సీసాలు స్వాధీనం

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నడుపుతున్న బెల్ట్‌షాప్‌పై సిద్దిపేట టౌన్ సీఐ ఉపేందర్ అధ్వర్యంలో గురువారం పోలీసులు దాడిచేసి మద్యం సీసాలు, బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని వాసవినగర్‌లో అశన్నగారి కవిత భర్త ప్రకాష్(32) వాసవినగర్ లోని ఇంట్లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో టూ టౌన్ సీఐ ఉపేందర్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. దాడిలో 13.32 లీటర్ల విస్కీ బాటిళ్ల అలాగే బీర్ సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ ఇండ్లల్లో,హోటళ్ల, ఫాస్ట్‌పుడ్ సెంటర్లు, కిరాణా షాపులలో ఇతర దుకాణాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. జూదం, పేకాట అడిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ అనుమతిలేకుండా ఇసుక, పిడిఎస్‌బియ్యం అక్రమంగా రవాణా చేసిన నిల్వచేసిన కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. అక్రమంగా బియ్యం నిల్వ చేసిన రవాణా చేసిన జూదం, పేకాట అడిన, అక్రమంగా ఇసుక రవాణా చేసిన వెంటనే తమకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.




స్వాధీనం చేసుకున్న మద్యం

## తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌గా మామిళ్ల జ్యోతికృష్ణ

- 17 మంది సభ్యులలో 11 మంది హాజరు
- ఎన్నిక నిర్వహించిన ఆర్డీవో జయచంద్రారెడ్డి
- పదిమంది సభ్యుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ప్రకటించిన ఆర్డీవో

**మెదక్, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి,** తూప్రాన్ మున్సిపల్‌ను ఎట్టకేటకు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సొంత నియోజకవర్గంలోని మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిళ్ల జ్యోతి కృష్ణ పదిమంది సభ్యుల మద్దతుతో చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తూప్రాన్ మున్సిపల్‌లో గత రెండు నెలలుగా జరిగిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా సభ్యుల కోరంతో జరిగిన చైర్‌పర్సన్ ఎంపికతో ఉత్కంఠకు తెరపడింది. తూప్రాన్ మున్సిపల్‌లో 16 మంది కౌన్సిలర్‌లు ఉండగా అందులో పదిమంది కౌన్సిలర్లు చైర్మెన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన విషయం విధితమే. కాగా గత 6న జరిగిన అవిశ్వాస ఓటింగ్‌లో నెగ్గడంతో గతంలో ఉన్న చైర్మెన్‌ను తొలగించి వైస్‌చైర్మెన్‌గా ఉన్న శ్రీనివాసును ఇంచార్జి చైర్మెన్‌గా నియమించారు. అలాగే చైర్మెన్ ఎంపిక కోసం ఎన్నికల కమిషన్‌కు పంపడంతో నేడు నిర్వహించేందుకు ఆదేశాలు ఇవ్వడంతో గురువారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, కమిషనర్ ఖజా మహినుద్దీన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఎంపికను చేపట్టారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశానికి ముందుగా ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి హాజరయ్యారు. 11.30 గంటల వరకు కూడా కౌన్సిలర్లు హాజరుకాలేదు. అనంతరం 11.45 నిమిషాల వరకు ఒక్కొక్కరుగా పదిమంది సభ్యులు హాజరయ్యారు. దాంతో ఆర్డీవో జయచంద్రారెడ్డి కోరం సభ్యుల హాజరవడంతో ఎంపిక ప్రక్రియను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముందుగా చైర్మన్ అభ్యర్థికి ప్రతిపాదనలు చేయాలంటూ తెలపడంతో కౌన్సిలర్ జిన్నా భగవాన్‌రెడ్డి నాలుగో వార్డు సభ్యురాలు మామిళ్ల జ్యోతి కృష్ణను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జ్యోతికృష్ణను బలపరుస్తున్నట్లు కోడిపాక నారాయణ గుప్తా తెలిపారు. అనంతరం ఎలాంటి ప్రతిపాదనలు రాకపోవడంతో తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మామిళ్ల జ్యోతికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డీవో జయచంద్రరెడ్డి ప్రకటిస్తూ, నియామకపత్రాన్ని అందజేశారు. చైర్‌పర్సన్‌గా ఎంపికైన మామిళ్ల జ్యోతికృష్ణతో ఆర్డీవో జయచంద్రారెడ్డి ప్రమాణస్వీకారాన్ని చేయించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుట నర్సారెడ్డి చైర్‌పర్సన్‌గా ఎంపికైన మామిళ్ల జ్యోతికృష్ణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నందాల శ్రీనివాస్, జిన్నా భగవాన్‌రెడ్డి, చింత రవీందర్‌రెడ్డి, బాలాపురం రాజు, పల్లెర్ల జ్యోతి, జమాల్పూర్ లక్ష్మి, కోడిపాక నారాయణగుప్తా తదితరులు పాల్గొన్నారు.




చైర్మన్ ఎన్నిక ధృవపత్రాన్నిఅందుకుంటున్న జ్యోతికృష్ణ

# బండిపై పొన్నం చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జీ బొమ్మ శ్రీరాంచక్రవర్తి**

**హుస్నాబాద్, మార్చి 21,ప్రభాతవార్త** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌పై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బొమ్మ శ్రీరాంచక్రవర్తి డిమాండ్ చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ ఒక పార్లమెంట్ సభ్యులు అయిన బండి సంజయ్‌పై అవినీతి ఆరోపనలు ఎదుర్కొన్న పొన్నంను అక్కడి ప్రజలు తరిమారని,అక్కడ తరిమితే హుస్నాబాద్‌కు వచ్చి గెలిచి మంత్రి అయ్యారని గుర్తుంచుకోవాలన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ శాసనసభ్యునిగా ఓటమిపాలైతే తమలా పారిపోలేదని,తిరిగి అక్కడే ఎంపిగా పోటీ చేస్తున్నారన్నారు.మచ్చలేని నాయకుడు బండి సంజయ్ అని అతనిపై అవినీతి ఆరోపనలు లేనందువల్లనే తమ పార్టీ అధిష్టానం తనను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిని చేయడంతో పాటు మళ్లీ కరీంనగర్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు.కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, కేటీఆర్‌లతో పొన్నం ప్రభాకర్‌కు దోస్తీ ఉందన్నారు.పొన్నం ప్రభాకర్ తానే తప్పు చేస్తూ ఎదుటి వారి మీద బట్టకాల్చి వేస్తున్నారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో తమ పార్టీ మంత్రులు వారికి సంబంధం లేని ఎమ్మెల్యే ఉంటే వారికి సంబంధం లేకుండా అధికారులను పనులు చేసుకోవాలని ఆదేశించే వారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆరు గ్యారంటీలు అమలు కాలేదని ఎందుకు అమలు చేయలేదో మంత్రి ప్రజలకు సమాదానం చెప్పాలన్నారు.

త్వరలోనే వడ్ల కోతలు ప్రారంభమౌతున్నాయని,రైతులకు ఇస్తామన్న బోనస్ 500లతో పాటు కౌలు రైతుల లిస్టు ఎంతవరకు వచ్చిందో తేల్చాలన్నారు.హుస్నాబాద్ శాసనసభ్యులుగా గెలిసి మంత్రి పధవి పొందిర పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండడం లేరని,ప్రలజకు చిన్న అవసరం వచ్చినా హైదరాబాద్ వెళ్లాల్సిన దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంలో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని,పొద్దున హైదరాబాద్ వెళ్తే సాయంత్రానికి హుస్నాబాద్‌కు చేరుకుంటానన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ఇప్పటికైనా మంత్రి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

## మల్లన్న స్వామి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలి

**గుమ్మడిదల, మార్చి 21 ప్రభాతవార్త:** మల్లన్న స్వామి కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలని సీజీఆర్ ట్రస్టు చైర్మన్, నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మల్లన్న జాతర మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా సీజీఆర్ ట్రస్టు చైర్మన్, నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందన్నారు. మల్లన్న స్వామి కృపతో గుమ్మడిదల గ్రామ ప్రజలు, మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, ఆలయ నిర్వాహకులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికే ఎమ్మార్పీఎస్ మద్దతు



బీజేపీ రఘునందన్‌రావు

**వెల్దుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలోని బీజేపీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు అధ్యక్షతన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బీజేపీ ఇంచార్జి మురళీ యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి మాదిగ, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రుక్మిణి పాండురంగ స్వామి ఆలయ వార్షికోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**



పూజలో పాల్గొన్ని సునీతాలక్ష్మారెడ్డి, ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలోని రుక్మిణి పాండురంగస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మాజీ సర్పంచి మధుసూదన్‌రెడ్డి, శంకరయ్య, నాయకులు స్టేషన్ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, నర్సింలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలను పెంచాలి : డిఆర్‌డిఓ జయదేవ్



ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న డిఆర్‌డిఓ జయదేవ్

**జగదేవ్‌పూర్, మార్చి 21 (ప్రభాతవార్త):** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలను పెంచాలని డిఆర్‌డిఓ జయదేవ్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పీర్లపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను గురువారం డిఆర్‌డిఓ జయదేవ్ ఎంపిడిఓ యాదగిరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించడానికి రోజూవారి కూలీలను పెంచాలని అన్నారు. కూలీలకు పనిచేసే చోట నీడను, త్రాగునీటి వసతి కల్పించాలని, అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ రోజువారీగా కూలీలను పనిచేసే ప్రదేశంలోనే మస్టర్‌లో సంతకాలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ బాలకృష్ణ, ఎంపిఓ శ్రీనివాసవర్మ, ఏపిఓ లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఐలయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్, మార్చి 21 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన మున్సిపల్ కార్మికుడు సల్ల స్వామి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సల్ల నరేష్ తదితరులు ఉన్నారు.

## ఎండిన పంటలు - పశువులకు గ్రాసం

**చిన్నశంకరంపేట, మార్చి 21,ప్రభాతవార్త:** రైతన్న ఆరుగాలం శ్రమించిన పంట ఇంటికి చేరకుండానే పశువులకు గ్రాసంగా మారుతోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది చెరువులలో నీరు తగ్గడం, బోర్లు ఇంకిపోవడంతో మండడలంలోని పలు గ్రామాలలో వరి పంటలు ఎండిపోయాయి. దీంతో రైతులు ఎండిన వరి పంటను పశువులకు వదిలేశారు. శాలిపేటలో రైతు యాదగిరి తనకున్న వ్యవసాయ పోలంలో ఎకరన్నర వరి పంటను వేయగా, వరి పోట్ట దశలో ఉన్నప్పుడే బోరు ఎండిపోవడంతో వరి పంటను కోసి పశువులకు మేతగా వేస్తున్నాడు.



శాలిపేటలో ఎండిన వరి పంటను కోస్తున్న రైతు యాదగిరి



ఎంపి బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న ఆయా పార్టీల నాయకులు

## బిజెపిలో చేరిన ఆయా పార్టీల నాయకులు

**జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎంపి, జహీరాబాద్ భారతీయ జనతా పార్టీ ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో గురువారం ఆయా రాజకీయ పార్టీల నాయకులు(300 మంది) బిజెపిలో చేరారు. బిజెపిలో చేరిన నాయకులను ఎంపి బిబిపాటిల్ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్, జగన్, విజేందర్‌రెడ్డి, దేశెట్టి పాటిల్, అరుణ కౌలాస్, అర్చన సారడ, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బిఆర్‌ఎస్ నాయకుల చేరికలు

**నర్సాపూర్, మార్చి 21, ప్రభాతవార్త:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హత్నూర మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 40 మంది నాయకులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరింస్తుందన్నారు.కాగా కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మంచి ప్రజాపాలన అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకురాలు సుహాసిని కెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, హత్నూర మండల అధ్యక్షులు కృష్ణ, నర్సాపూర్ అధ్యక్షులు మల్లేషం, కొల్చారం అధ్యక్షులు మల్లేషంగౌడ్, రుస్తుంపేట ఎంపిటీసీ అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రామాగౌడ్, నాయకులు మల్లేష్‌యాదవ్, శ్రీశైలంయాదవ్, శివకుమార్, రాజు, పోచాగౌడ్, నర్సింలు, నరెందర్, కృష్ణ, విష్ణు, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఐదేళ్లలో కోటి మొక్కలు నాటుతాం

**మొయినాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఎంఈఐఎల్ డైరెక్టర్ సుధారెడ్డి అన్నా రు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని జాతీయ రహదా రు లు, విద్యా సంస్థలు, ప్రార్థనా మందిరాలు, ఆసుపత్రులు, ఇతర ప్రాం తాల్లో మొక్కలు నాటుతామని తెలిపారు. మానవ జీవితంలో అంతర్భా గమైన ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండా ల్సిన అవసరం ఉందని, ప్రకృతి, పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర అత్యంత ముఖ్యమైనదని సుధారెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ఫౌండేషన్, సుధారెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నుంచి మొక్కలు నాటటం వేగవంతం చేస్తామన్నారు.

## లింగంగౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

**మొయినాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** సిపిఐ కార్యకర్త లింగం గౌడ్ ఆశయాలను కొనసాగించాలని అతను చేసిన భూ పోరాటాలను మొయినాబాద్ మండలంలో కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మొయినాబాద్ మండలం తోలుకట్ట గ్రామానికి చెందిన లింగం గౌడ్ 23వ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భం గా రామస్వామి మాట్లాడుతూ మొయినాబాద్ మండలం తోలుకట్ట గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని భూ పోరాటం నిర్వహించిన సిపిఐ కార్యకర్త లింగం గౌడ్ అని ఆయన కొనియాడారు. లింగం గౌడ్ లేని లోటు పార్టీలో కనబడుతుందని అన్నారు. మొయినాబాద్ మండ లంలో కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని, అతను జీవితం ప్రజా ఉద్యమానికి అంకితం చేసిన నాయకుడు లింగం గౌడ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మొయినాబాద్ మండల కార్యదర్శి కె.శ్రీను, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**మొయినాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయినట్లు రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమ న్వయ అధికారి డాక్టర్ శారదా వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ పరీక్ష రాయాలని, మిగిలిన వివరాలకు తమ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## వైభవంగా కోటచింతల జాతర ఉత్సవాలు

**చౌడపూర్ మార్చి21,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మరికల్-కిష్టంపల్లి గ్రామ పరిధిలోని పురాతన ఆలయంగా పేరుగాంచిన శ్రీ కోటచింతల బసవేశ్వర స్వామి దేవాలయంలో నాలుగు రోజుల జాత ర ఉత్సవాలు అత్యంత వైభవంగా ,భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. గురువారం తెల్లవారుజామున అగ్నిగుండం,రథోత్సవ కార్యక్ర మాల అనంతరం శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా పూజారి మఠం సిద్ధయ్య ఆధ్వర్యంలో జరిపించారు.జాతర ఉత్సవ కమిటీ నరసింహా రెడ్డి,పాండురంగయ్య,సత్య కుమార్, శ్రీనివా సులు, దామోదర్,నరేందర్,శివుడు,మల్లికార్జున్,ప్రభు లింగం, రమేష్, రాజేష్, రాజు,రామోహ్మన్ శర్మ భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే క్విజ్ పోటీలు

**ధారూర్, మార్చి21,ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే క్విజ్ పోటీలు తోడ్పడుతాయని మండల విద్యాధికారి బాబుసింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నాగారం కుక్కింద రాజాపూర్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో కుక్కింద ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమ తులు అందజేశారు. వారు మాట్లాడుతూ తర్వాత జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పలత శ్రీనివాస్ వెంకటయ్య శిక్షణ ఫౌండేషన్ మెం టర్లు పాల్గొన్నారు.



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితురాలికి అందిస్తున్న ఎస్ఐ

## బాధితురాలికి పోయిన్ సెల్‌ఫోన్ అందజేసిన పోలీసులు

**మిరుదొడ్డి, మార్చి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన రంగనమైన అనిత సెల్‌ఫోన్ పోయిందని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా మిరుదొడ్డి పోలీసులు ట్రాప్‌అవుట్ చేశారు. పోగొట్టుకున్న ఫోన్‌ను రికవరీచేసి ఎస్ఐ పరుశ రాములు చేతుల మీదుగా గురువారం తిరిగి బాధితురాలికి అందించారు.

## పరిసరాల పరిశుభ్రతను అందరూ పాటించాలి

**మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్**

**నర్సాపూర్, మార్చి 21, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్నివార్డుల్లో ఆ వార్డులకు చెందిన ప్రజలు అందరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిదిలోని 8వ వార్డు, 15వ వార్డులలో నడుస్తున్న పారిశుధ్య పనులు మురికికాలువల పరిశ్శుబం, నల్లా కనెక్షన్‌లవద్ద లీకేజీలను. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చిమొక్కల తొలిగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నందున ఆయన ఈ పనులను పరిశీలించారు. ఈసందర్బంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ వార్డు ప్రజలు ఎప్పడికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అంతేగాక ఈ వార్డుల్లో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తెస్తే అట్టి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.నర్సాపూర్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పారిశుధ్యం బాగా ఉంచెందుకు పాటుపడతానని తెలిపారు. ఈపనులను పరిశీలించిన అనంతరం మున్సిపల్, పారిశుధ్య సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో8 వ వార్డు కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్, 15 వ వార్డు కౌన్సిలర్ పంబళ్ళ లలిత బిక్షపతి, వార్డు ప్రజలు శ్రీనివాస్, అంజాగౌడ్, ఆంజనేయులు, వలీయోద్దీన్, నెల్లూర్, కిష్టమ్మ, సంతోషన తదితరులుపాల్గొన్నారు.

## ఆవుల రాజిరెడ్డి సమక్షంలో ఎల్‌వోసి అందజేత

**నర్సాపూర్, మార్చి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇబ్రాహీంబాద్ గ్రామానికి చెందిన పట్లోళ్ళ కొండల్‌రెడ్డికి అనారోగ్యంతో బాదపడుతున్నందున ఆయనకు అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిది నుంచి 2 లక్షల పదివేల రూపాయిల ఎల్‌వోసి చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డిచేతులమీదుగా ఇబ్రాహీంబాద్ గ్రామస్తులు సత్యనారాయణకు అందజశారు.ఈ కార్యక్రమంలోటిపిసిసి రాష్ట్ర నాయకురాలు సుహాసిని కెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, హత్నూర మండల అధ్యక్షులు కృష్ణ,నర్సాపూర్ అధ్యక్షులు మల్లేషం, కొల్చారం అధ్యక్షులు మల్లేషంగౌడ్, రుస్తుంపేట ఎంపిటీసీ అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రామాగౌడ్, నాయకులు మల్లేష్‌యాదవ్, శ్రీశైలంయాదవ్, శివకుమార్, రాజు, పోచాగౌడ్, నర్సింలు, నరెందర్, కృష్ణ, విష్ణు, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత హనుమంతుడి భక్తిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఇబ్రహీంపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** యువత హనుమంతుడి భక్తిని, గుణగనాలను స్ఫూర్తిగా తీసుకోవాలని హరివర అఖండ క్షేత్రం వ్యవస్థాప కు డు సదా వెంకట్‌రెడ్డి సూచించారు. ఈ నెల 30న ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కొనకట్టపై ( శేరిగూడ) వద్ద 108 అడుగుల హనుమంతుని విగ్రప్రతిష్ఠాప నకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామీజి సమక్షంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు, పండితులు విగ్రహ నిర్మాణ శంకు స్థాపన కార్యక్ర మంలో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం 108 అడుగుల విగ్రహ నిర్మాణ శంకు స్థాపన కార్యక్రమ ప్రచార రథాలు శ్రీశ్రీశ్రీ విద్యా రణ్య భారతి స్వామీజి ప్రారంభించి, విగ్రహం ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు. ఈ సం దర్భంగా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కొనకట్టపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదా వెంకట్ రెడ్డి మాట్లా డుతూ.. ప్రత్యేక తెలంగాణ సాధనలో భాగంగా 2011లో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సమయంలో వచ్చిన అలో చనే ఈ 108 అడుగుల హనుమాన్ విగ్రహ నిర్మా ణం అని అన్నారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాం తాల్లో అనేక స్థలాలు వెతికితే, ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కొనకట్ట వద్ద భాగుటుందని. అక్కడ నిర్మిస్తే ఇబ్రహీంపట్నం పర్యాట కంగా, ఆధ్యాత్మికంగా అభి వృద్ధి చెందుతుందని పులువురు సూచించినట్లు చెప్పారు. హనుమాన్ విగ్రహ నిర్మాణం తలపె ట్టినప్పటి నుండి ఇబ్రహీం పట్నం కొనకట్టపై ప్రతి మంగళవారం హనుమాన్ పారాయణం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే మ ల్‌రెడ్డి రంగారెడ్డి సంపూర్ణంగా సహకరించారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణంలో 14 శాతం యువత సహకారం ఉండ నున్నట్లు చెప్పా రు. ఈ నిర్మాణం పూర్తయితే రాష్ట్రం లో మొదటి ఎత్తయిన విగ్రహమని, దేశంలోనే తొమ్మిదవ ఎత్తయిన విగ్రహంగా ఉంటుందని పేర్కొన్నారు. 108 అడుగుల హనుమాన్ విగ్రహ నిర్మాణానికి 108 గ్రామాల్లోని ప్రజల ప్రత్యేక్ష భాగ స్వామ్యం ఉంటుందని, అదేవిదంగా ఈ విగ్రహ నిర్మాణంలో భాగంగా అఖండ సంకల్ప యాత్ర రథాలు 108 గ్రామలు సందర్శింస్థాయని, ప్రతి ఒక్కరు ఈ కార్య క్రమంలో పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కోటపల్లి,మార్చి 21, ప్రభాతవార్త;** కోట్‌పల్లి కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులకు గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని గురువారం నాడు మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం ఇచ్చిన్నట్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ కార్మికులకు అండగా నిలిచి అయన మాట్లా డారు. గత ప్రభుత్వంలో కార్మికుల జీతాలు ఎప్పటికప్పుడు ఇవ్వడం జరిగింద న్నారు. కార్మికుల జీతాలు ఇవ్వాలని మండల అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని వాపో యారన్నారు. అదే విధంగా కార్మికులు అధికారులకు జీతాలు అడుగు తుంటే కార్మికులను ద్వేషించడం జరుగుతుందని ఆ బాధను వ్యక్తం చేయ డం జరిగిందన్నారు. గత ఐదు నెలలు నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషన ఎలా కొనసాగించాలని దీంతో ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నామని వాపోయారన్నారు.ఎవరికి అడిగిన సమస్యలు పరిష్కరించుకోవడంతో విసుగు చెంది అంబేద్కర్‌కు విగ్రహనికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కార్మికుల అవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇక్బాల్, ప్రేమ్‌కుమార్, ఉదయ్‌కుమార్, పాల్గొన్నారు,



చాట్లపల్లికి చెందిన లబ్ధిదారు రాణికి డ్రోన్ అందజేస్తున్న దృశ్యం

## నమో డ్రోన్ దిది పథకంతో మహిళల అభివృద్ధి

**జగదేవ్‌పూర్, మార్చి 21 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమో డ్రోన్ దిది పథకం మహిళల అభివృద్ధికి తోడ్పడుతుందని కోరమాండల్ ఇంటర్నేషల్ కంపెనీ చీఫ్ అగ్రానమిస్ట్ డాక్టర్ వినయ్ ఫరీదా అన్నారు. నమో డ్రోన్ దిది పథకం ద్వారా కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ వారు ఎంపికచేసిన మహిళలకు వ్యవసాయానికి ఉపయోగపడే డ్రోన్‌లను గురువారం మేడ్చల్ మండలం దేవరాంజల్ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అందజేశారు. ఇందులో భాగంగా జగదేవ్‌పూర్ మండలం చాట్లపల్లి గ్రామానికి చెందిన బరిగె రాణికి డ్రోన్‌ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి యొక్క విజన్ పైలెట్ ప్రాజెక్టు కింద వెయ్యి మంది మహిళలకు డ్రోన్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ఆధ్వర్యంలో 200 మంది ఎస్‌హెచ్‌జి మహిళలకు డ్రోన్‌లను అందివ్వడం జరిగిందని తెలిపారు. ఈ చారిత్రాత్మకమైన ఘట్టంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ భాగస్వామ్యం కావడం హర్షించదగ్గ విషయమని, ఒకేసారి మహిళల చేత వెయ్యి డ్రోన్‌లను ఎగరవేసిన ఘనత కేవలం మన దేశానికే దక్కిందని, ఇది ఒక చారిత్రాత్మకమైన మార్పు అని అన్నారు.

**డ్రోన్ పైలెట్‌గా మారడం సంతోషంగా ఉంది:బరిగె రాణి**

వ్యవసాయ కుటుంబంలో జన్మించి డిగ్రీ చదివి కోటిలింగాల రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్న తాను నమో డ్రోన్ దిది పథకం ద్వారా వ్యవసాయానికి ఉపయోగపడే డ్రోన్‌ను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ డ్రోన్ ద్వారా గ్రామంలోని రైతులకు వారు పండించే పంటలకు పురుగు మందుల పిచికారికి ఉపయోగపడుతుందని, దీని ద్వారా తాను అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ అగ్రానమిస్ట్ సుధాకర్‌రెడ్డి, జోనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ మేనేజర్ స్వామి, సీనియర్ అగ్రానమిస్ట్ ప్రసాద్, మెనూ, ప్రీతమ్, అగ్రానమిస్ట్ శ్రీకాంత్, సిబ్బంది అశోక్, మార్కెటింగ్ అధికారులు, అగ్రానమిస్ట్‌లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలను ఆర్థికంగా ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే

**పాపన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నీటిపాలయ్యాయని, ఈదురు గాలులకు పంటలు నేలబారాయని, పంటలు నష్టపోయిన అన్నదాతలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మెదక్ మాజీ ఎమ్మెవల్య పి శశిధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. చేతకి వచ్చే పంటలు పాడవడంతో రైతులు పరిస్థితి దయనీయంగా మారిందని విచారం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు రైతులు సాగు చేస్తున్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం వివరాలను సేకరించి రైతులను ఆదుకునేలా సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందచేయాలని శశిధర్‌రెడ్డి సూచించారు.

## హెర్బల్ ప్రాడక్ట్స్ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** హర్బల్ ప్రొడక్ట్స్ నిర్వహకుల చేతిలో మోసపోయిన బాధితురాలు అత్మహత్యకు యత్నానికి పాల్పడగా..బాధితులు హెర్బల్ ప్రొడక్ట్స్ కార్యాలయం వద్ద అందోళనకు దిగిన సంఘటన గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితురాలి భర్త రాజిరెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సమ్రీన్ న్యూట్రిషన్ సెంటర్‌పేరిట మాధవ్ అలియాస్ ముదాసర్, రాజు, మనిసాలు సెంటర్‌ను ఏర్పాటు చేసి తమ సంస్థలో చేరి క్రమమైన జీవన విధానం పాటించడంతో పాటుగా హెర్బల్ ప్రొడక్ట్స్ తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు తీరుతాయని బరువు తగ్గుతారని ప్రచారం చేస్తున్నారు. నమ్మి మొదట సమ్మీన్ న్యూట్రిషన్ సెంటర్‌లో చేరి నెల రోజుల పాటు హెర్బల్ ప్రొడక్ట్స్ పేరిట నిర్వాహకులు సూచించినట్లు ప్రొడక్ట్స్ స్వీకరించి అనంతరం మానేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో నిర్వహకులు మాయ మాటలు చెప్పి తన భార్య స్వప్నను హెర్బల్ న్యూట్రిషన్ సెంటర్‌లో చేర్చుకున్నట్లు తెలిపారు. నిర్వాహకులు హెర్బల్ ప్రొడక్ట్స్ అమ్మి అదనపు అదాయం సంపాదించుకోవచ్చునని తెలిపి స్వయంగా సెంటర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించడంతో నమ్మిన స్వప్న లక్ష రూపాయాల విలువ చేసే నిర్వహకులు చేపిన హెర బ్‌ల్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. సెంటర్ ఏర్పాటు కోసం మరో రూ.4 లక్షల విలువ చేసే హెర్బల్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేయాలని నిర్వహకులు సూచించడంతో మోసపోయినట్లు భావించిన స్వప్న నెల రోజుల క్రింత టాబ్లట్స్ వేసుకొని అత్మహత్యాయత్నంకు పాల్పడినట్లు తెలిపారు. అత్మహత్యకు పురిగొల్పిన కారణాలు తెలుపుతూ స్వప్న రాసిన లేఖ బయటకు పడడంతో కుటుంబ సభ్యులు గురువారం రైతుబజార్ సమీపంలో హ్యాపి న్యూట్రిషన్ సె ంటర్ వద్ద అందోళన చేసి నిర్వహకులను నిలదీశారు. దీంతో సె ంటర్ వద్ద ఉద్రికత్త పరిస్థితి నెలకొనడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘట స్థలానికి చేరుకొని న్యూట్రిషన్ సెంటర్ నిర్వాహకులను పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి : శివకుమారి



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి

**చిన్నశంకరంపేట, మార్చి 21,ప్రభాతవార్త:** తల్లి పాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు త్లిపాలు పట్టించాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి తెలిపారు. గురువారం మండల పరిధి చందంపేటలో గర్భిణిలు, బాలింతలకు తల్లిపాలపై, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల గురించి వాటి నుండి అందే పోషణ గురించి వారికి అవగాహన కల్పించారు. ప్రతి మహిళ పౌష్టికాహారం తప్పనిసరిగా తిసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డ బరువును ప్రతి నెల అంగన్‌వాడీ కేంద్రంలో నమోదు చేయించాలన్నారు. ఆకు కూరలు ఎక్కువ మోతాదులో తినాలన్నారు. అనంతరం సామూహిక సీమంతం, అన్న ప్రసాద కార్యక్రమం, పోషన పక్వాడపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వప్న, జ్యోతి, భవానిలు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడికి అభినందనలు

**చిన్నశంకరంపేట,మార్చి 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ప్రీతమ్ ఎన్నికైన సందర్భంగా గురువారం చిన్నశంకరంపేట మండల నాయకులు భాగ్యనగరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేష్, జిల్లా కార్యదర్శి కొర్విపల్లికి చెందిన రామచందర్, సంగాయపల్లి మాజీ ఉప సర్పంచి సాయిలు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రీతమ్‌ను కలిసి అభినందించారు. ఎస్సీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.



ప్రీతమ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఈఓ వెంకటేశ్వర్

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డిఈఓ

**ఝరాసంగం, మార్చి 21. ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షలను గురువారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై డిఈఓ ఆరా తీశారు. పరీక్ష కేంద్రంలో 393మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయినట్లు డిఈఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. డిఈఓ వెంట ఎంఈఓ శ్రీనివాస్ ఉన్నారు.

## ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ



బెల్లాపూర్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ

**మనూర్, మార్చి 21, ప్రభాతవార్త:** శ్రీదత్తగిరి మహారాజ (పెద్దప్పగారు) 45వ వార్షిక అమరతిథిని పురస్కరించుకుని మండలంలోని బెల్లాపూర్ దత్త గిరి ఆశ్రమం నుంచి ఝరాసంగం మండలం బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమానికి 26వ తేదీన చేరుకునేలా పాదయాత్ర పల్లకి సేవ ఆరంభం అయింది. బుధవారం రాత్రికి పెద్దప్ప జన్మస్థలం బెల్లాపూర్‌లోని ఆశ్రమం లో రాత్రికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం గ్రామం నుంచి పాద యాత్రను ప్రారంభించడం 44 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం ప్రత్యేక పూజలతో, దిగంబర దిగంబరా శ్రీపాద వల్లభదిగంబరా అంటూ భక్తులు నామస్మరణ చేస్తూ పాదయాత్రను ప్రారంభించారు. గురువారం బెల్లాపూర్ నుంచి ప్రారంభం అయిన పాదయాత్ర పల్లకి సేవ మనూర్, పిప్రి గ్రామాల మీదుగా నియోజకవర్గ కేంద్రం అయిన నారాయణఖేడ్ మీదుగా రాయికోడ్, న్యాల్‌కల్, జహీరాబాద్ మండలాల మీదుగా ఝరాసంగంకు చేరుకుంటుంది.

## బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లు



బార్ అసోసియేషన్ ఎన్నికలకై నామినేషన్లు వేస్తున్న న్యాయవాదులు

**జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** 2024-25 సంవత్సరానికి గాను బార్ అసోయేషన్ ఎన్నికలను పురస్కరించుకుని న్యాయవాదులు నామినేషన్లను దాఖలు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షపదవికి గోపాల్ (ఇప్పపల్లి), ఉపాధ్యక్ష పదవికి పి.మాణెన్నపాటిల్, కార్యదర్శి పదవికి ఎం గోపాలకృష్ణ, కోశాధికార పదవికి బి ముదిరాజ్ గోపాల్, జాయింట్ సెక్రటరీ పదవికి ఎన్ సోమశేఖర్, లైబ్రేరియన్ పదవికి కార్తీక్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ సభ్యత్వానికి అనూష, బుజ్జమ్మలు ఎన్నికల అధికారి చంద్రశేఖర్ పాటిల్, సహాయ ఎన్నికల అధికారి బి విజయ్‌కుమార్‌లకు అందచేశారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపెడతా

### బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి గాలి అనిల్‌కుమార్

**ఝరాసంగం, మార్చి 21, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓ అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతానని బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ అన్నారు. గురు వారం ఝరాసంగంలో వాసవీ కళ్యాణ మండపంలో పార్టీ ముఖ్య నాయకు లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కార్యక్రమానికి ఎంపి అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కా పురం శివకుమార్, మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తంలు హాజరుకాగా ఎంపి అభ్యర్థి అనిల్‌కుమార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను అమలు చేయ దంలో విఫలం అయిందని,అందుకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లతో బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఆత్మకమిటీ చైర్మన్ పెంటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, జడ్పీటిసి సభ్యులు వినీలనరేష్, మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహగౌడ్, నాయకులు ప్రభుపాటిల్, జి నర్సింలు, వెంకట్‌రెడ్డి, శంకర్, అజీం, జగదీష్, హఫీజ్, కొల్లూరు రాజు, బద్దిపూర్‌రాజు పాల్గొన్నారు.

## అత్నూర్‌లో పోషణ పక్వాడ్



అత్నూర్‌లో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలోని అత్నూర్ గ్రామం లో గురువారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోషణపక్వాడ్ కార్యక్రమానికి తల్లులు, గర్భిణీలు, కిషోరబాలికలు హాజరయ్యారు. ఆకుకూరలు,చిరు ధాన్యాలు, పండ్లను ఆహారంగా తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై(రక్తహీనత రాకుండా ఉంటుందని) వివరించారు.కిషోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

### అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్

**జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కు యువత కృషి చేయాల్సిన అవసరం ఉందని అంబేద్కర్ యువజన సం ఘం డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం డివిజన్ అధ్యక్షులు డి.శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి అంబేద్కర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు మొగులయ్య గౌతమ్, కవి, గాయకులు రాంచందర్ భీంవంశీ, స్టడీ సర్కిల్ కార్యదర్శి రవికాంత్ పాల్గొన్నారు.

**ఏకగ్రీవంగా పట్టణ కమిటీ ఎన్నిక...**

అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా బి.మచ్చేందర్, ఉపాధ్యక్షులుగా జి.నర్సింలు, టి. సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా టి.శ్రీనివాస్, కోశాధికారిగా వై.శ్రీనివాస్, కార్యదర్శులుగా జి.చాణక్య, సిహెచ్.కిరణ్‌కుమార్, సంస్కృతిక కార్యదర్శి గా ఎం.రజినీకాంత్, కార్యవర్గ సభ్యులుగా జి.బస్వరాజ్, డి.అశోక్, గౌతమ్, టి.శేఖర్, ప్రవీణ్, పి.రాజు, బి.దశరథ్, టి.చంద్రశేఖర్, టి. భాస్కర్, మొగులయ్య, సుభాకర్, నాగరాజు, బి.కుమార్, బి.ధన్‌రాజ్, టి.సుమన్, డి.వినయ్‌కుమార్, డి.రాములు, కృష్ణ,విశ్వనాథ్, సలహాదారు లుగా రాంచందర్ భీంవంశీ, ముగులయ్య గౌతమ్, డి.శ్రీనివాస్, అ రవికాంత్‌లను ఎన్నుకున్నట్లు డి శ్రీనివాస్ తెలిపారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలి

**జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:**

వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మిషన్ భగీరథ అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి ఉపాధ్యక్షులు వి రాములు సూచించారు. శుక్రవారం ఎంపిపి ఉపాధ్యక్షులు రాములు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ విద్యుత్ కోతలు లేకుండా వ్యవసాయానికి నిరంతం విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ అధికారి శైలజ మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగుకు అత్యంత ప్రాధాన్యతి ఇస్తూ ప్రోత్సాహిస్తోందని, 50 శాతం సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్‌అండ్‌బి డీఈ నరసింహులు మాట్లాడుతూ చిరాగ్‌పల్లి నుంచి మన్నాపూర్ వరకు బిటి రోడ్డును అభివృద్ధి

**మండల సర్వసభ్య సమావేశంలో అధికారులతో ఎంపిపి ఉపాధ్యక్షుడు రాములు**



మాట్లాడుతున్న రాములు

చేసేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. మల్చల్మె, మొగుడంపల్లి వైద్యాధికారులు డాక్టర్ సీతారాం, డాక్టర్ నవనీత్ మాట్లాడుతూ వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాంతులు, విరోచనాలు అయితే గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఎన్సిడి కార్యక్రమం ద్వార గ్రామాల్లో చర్మ వ్యాధులు గుర్తించే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. సమావేశంలో జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, సత్వార్ సొసైటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

### -బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి గాలి అనిల్‌కుమార్

**అల్లాదుర్గం, మార్చి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని పురాతన శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ అన్నారు. గురువారం ఆలయానికి గాలి అనిల్ కుమార్ చేరుకోగా ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అనిల్‌కుమార్‌కు ఆశీర్వచనలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ వైకుంట ఏకాదశి పర్వదినం రోజున భక్తులు ఉత్తర ద్వారం ద్వార దర్శనం చేసుకునేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయంలో నూతన ధ్వజ స్థంభం ఏర్పాటు పూజా కార్యక్రమాల్లో భాగంగా గురువారం మూల మంత్ర హోమం, దాన్యాధి వాసము, సుదర్శన హోమం పూజా కార్యక్రమాలు నేత్ర పర్వంగా నిర్వహించారు. కార్యక్రమంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, అల్లాదుర్గం ఎంపిపి అనిల్‌కుమార్‌రెడ్డి, దక్షిత మద్య రైల్వే బోర్డు సభ్యులు కాశీనాథ్, బిఆర్ఎస్ నాయకులు పి నర్సింలు, శివరాం, అంజి యాదవ్, ఎం బేతయ్య, నక్క సూర్య కుమార్, పవన్, దశరథ్, మోహన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచనాత్మకమైన అక్షరాల అనుభూతులు లక్షల విలువ చేస్తాయి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి

**హుస్నాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** ఆలోచనాత్మకమైన అక్షరాల అను భూతులు లక్షల విలువ చేస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ గిరి బిక్షపతి అన్నారు. గురువారం ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కవిత రచన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సహాయాచార్యులు వెంకటేశ్వర్లు విద్యార్థులకు కవిత్వ రచనతో పాటు మెళకువలు తెలియజేశారు.కవిత్వం హృదయాలను శుద్ధి చేస్తుందని, కవిత్వం రాసే వారికి పరిశీలనా దృష్టి ఉంటుందన్నారు. ఎదుటి వారు, సమాజం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు.కవులు వారు రాయాలనుకునే విషయాన్ని పోలికలతో,ఊహలతో వాస్తవాలతో సహృ దయతను జోడించి రాయాలన్నారు.ఆంగ్ల అధ్యాపకులు రేణుక మాట్లాడుతూ ప్రపంచ కవితా దినోత్సవం ఎంతో మంది కవిత్వం పట్ల అవగాహన కల్పిస్తుందన్నారు.ప్రతీ ఒక్కరు కవిత్వాలు వినాలని,చదవాలని ,వీలయితే రాసి ఆనందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జెవి రాజిరెడ్డి, అధ్యాపక బృందం ఏలూరి కోమల,పి పద్మ,కె రాజ్యలక్ష్మి,ఎం జ్యోష్ణ, ఎన్ సుమలత, బి గ్లోరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మార్చి 21 (ప్రభాతవార్త):** మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన మంగలి నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న బిజెపి మర్కుక్ మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు నర్సింలు, వెంకటేష్, పత్తి మహేష్ తదితరులు ఉన్నారు.

## పోషకాహారంపై గర్భిణీలకు అవగాహన

**వర్గల్, మార్చి 21 (ప్రభాతవార్త):** పోషణ వారోత్సవాలలో భాగంగా గురు వారం వర్గల్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓ వెంకట రాజమ్మ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరు ధాన్యాలలో బలమైన పోషకాలు ఉంటాయని, గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వర్గల్ పిహెచ్‌సి వైద్యాధికారి హరిత, సిహెచ్ఓ వెంకటేశ్వరమ్మ, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి, పోషణ అభియాన్ బృందం కిరణ్, రాము, అశ వర్కర్, ఏఎన్ఎంలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిడిపిఓ వెంకటరాజమ్మ



అవార్డులు అందిస్తున్న డిపో మేనేజరు వెంకటేశ్వర్లు

## ప్రోత్సాహకాలు ఉద్యోగులకు ఉత్సాహాన్ని ఇస్తాయి

### ఆర్టీసి డిపో మేనేజరు వెంకటేశ్వర్లు

**హుస్నాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** ఉద్యోగులకు ప్రోత్సహకాలు అందిస్తే వారు నూతన ఉత్సాహంతో పనిచేస్తారని డిపో మేనేజరు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం బస్‌డిపోలో జనవరి 2024 నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు,కండక్టర్లకు నగదు ప్రోత్సహకాలు అంద జేసి వారికి అభినందన సభలో వారికి ప్రగతి చక్ర అవార్డులు పంపిణీ చేశారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ రోజు వేల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు విధినిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ డిపో లాభాల బాటలో నడిచేందుకు పాటు పడుతున్న ఉద్యోగుల కష్టాలు గుర్తించి ఇలాంటి అవార్డులు, ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారు రానున్న రోజుల్లో ఉత్సా హంగా పని చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీధర్,ట్రాఫిక్ సూపరిండెంట్ నర్సయ్య,మెకానిక్ సూపరిండెంట్ సామ్యూల్,అకౌంటెంట్ లక్ష్మారెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**రాయపోల్, మార్చి 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్ అధ్యక్షతన మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.రాయపోల్ మండల ఉపాధ్యక్షు లుగా రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డి, ఓబిసిమోర్చా అధ్యక్షులుగా నామసాని స్వామి, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కొంగరి స్వామి, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా టెంకంపేట నర్సింలు,మండల కార్యవర్గ సభ్యులుగా శ్యామ్‌రావు, రేకుల సత్యపాల్‌రెడ్డి, వీరాచారి, గడ్డమీద అశోక్, ఎక్కల అశోక్‌లుగా ఎన్నుకున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు రాజాగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు వెంకట్‌గౌడ్, బిజెపి మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి, సుకేందర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేష్‌గౌడ్, స్వామి, తిరుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్, గణేష్, కనకయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## చెరువులో మునిగి వ్యక్తి మృతి

**ములుగు, మార్చి 21 (ప్రభాతవార్త):** చెరువులో మునిగి ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన ములుగుమండలం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మామిడాల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు మండలం తునికిబొల్లారం గ్రామానికి చెందిన పర్వతం స్వామి(35) చిత్తు కాగితాలు ఏరుకొని వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడు. 20వ తేదీ బుధవారం మద్యం సేవించి సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చాడు. తిరిగి సాయంత్రం 5 గంటలకు బయటకు వెళ్ళి వస్తానని చెప్పి వెళ్ళిన స్వామి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మామిడాల గ్రామ సమీపంలో ఉన్న సాయి చెరువులో స్నానం చేయడానికి బట్టలు, చెప్పులు గట్టుపై పెట్టి చెరువులో దూకాడు. మద్యం సేవించి ఉన్న స్వామి చెరువులో మునిగిపోయి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చెరువు వద్దకు వెళ్ళి వెతుకగా ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం 10 గంటలకు స్వామి చెరువులో శవమై తేలాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్వామి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య పర్వతం కొండవ్వతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మధు తెలిపారు.

# బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువు

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:**

సిద్దిపేట నియోజకవర్గంతో పాటు పట్టణంలో గత బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయిందని..కొందరూ బిఆర్ఎస్ నాయకులు రెవెన్యూ అధికారల అండదండలలో ప్రభుత్వ భూములను ధర్జాగా కబ్జాలు చేశారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆరోపించారు. గురువారం ఆయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల శివారులోని పోలీసు కన్వెన్షన్ హాల్ వెనకాల సర్వే నంబర్ 21లో 18 గుంటల ప్రభుత్వ భూమిని అప్పనంగా కబ్జా చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కబ్జాలు చేశారని తెలిపారు. పొన్నాల గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి భర్త 18 గుంట



కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు

ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నారని ఆరోపించారు. అలాగే డబుల్ బెడ్ రూంల వెనకాల రెస్ట్ రూమ్స్ నుంచి ఉన్న రోడ్డును కబ్జా చేసి ప్లాటు చేసి అమ్ముతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల కబ్జాలకు గతంలో ఇక్కడ పని చేసిన తహశీల్దార్లే అండగా నిలిచారని తెలిపారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన పొన్నాలకు చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు గాయాజుద్దీన్, ఫయాజ్ ఉన్నారు.



ఆర్డీఓ అశోక్ చక్రవర్తికి వినతిపత్రం అందజేస్తున్న మాణిక్యం

## భూసమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాణిక్యం

**నారాయణఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం డిమాండ్ చేశారు. గురువారం నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక్‌చక్రవర్తికి డివిజన్ పరిధిలో రైతులుఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యల పరిష్కరం కోసం స్పెషల్ డ్రైవ్ ఇచ్చిందని అన్నారు. అనేక ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యల పరిష్కారం కాలేదు. తహశీల్దార్ ఆర్డీఓ కలెక్టరు సీసీఎల్ఏ పరిధిలో ధరణి భూ సమస్యలు పరి ష్కరించాలని ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు. గత ప్రభుత్వంలో ధరణి లో సమస్యలు పరిష్కారం కాలేదు. రైతులు భూసమస్యలతో తీవ్ర ఇబ్బ oదులు పడుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం: ఆర్డీఓ**

పెండింగ్‌లో ఉన్న ధరణి భూసమస్యలను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ సీపీఎం నాయకులు సతీష్, అరుణ్, బస్వరాజ్, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్సిరాం పాల్గొన్నారు.

## కంగ్టి కస్తూర్బా పాఠశాలలో పరిచయ్ శిబిరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కంగ్టి, మార్చి 21 ప్రభాతవార్త:** కస్తూర్బా పాఠశాలలో ఎన్జీవో వాయిస్ 4 బాలికల ఆధ్వర్యంలో పరిచయ్ వేదిక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా నిర్వాహకులు గర్ల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి చంద్రిక మాట్లాడుతూ షెడ్యూల్డు తెగల పిల్లలకు నాణ్యమైన విద్యను అందంచడమే లక్ష్యంగా ఎన్జీవో వాయిస్ 4 గర్ల్స్ పనిచేస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాఠశాలలు అకాడమిక్ నాన్ అకడమిక్ విద్య రెండింటికి ప్రాధన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఎన్జీవో, వాయిస్ 4 గర్ల్స్ ప్రస్తుతం తెలంగాణలోని 16 తెలంగాణ సోషల్ వెల్ఫర్ రెసిడెన్షి యల్ పాఠశాలల్లో పది రోజుల పాటు హర్ వాయిస్ క్యాంపుల రెండవ దశ పరిచయ్‌ని నిర్వహిస్తోందన్నారు. శిబిరంలో, బాలికలు యుక్తవయస్సు, రుతుక్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు హింస గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సంస్కృతి సమాజం నిర్దేశించినట్లుగా బలం, అందం, లింగం ప్రమాణాలను ఆత్మ పరిశీలన చేసుకోవడానికి వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ విద్య శిబిరాలు పదిరోజుల పాటు కేజీబీవీ కంగ్టి పాఠశాలలో నిర్వహిస్తున్నారు. 124 విద్యార్థులు ప్రస్తుతం ఈ శిబిరా నికి హాజరవుతున్నారని తెలిపారు.పదిరోజులు పరిచయ్ శిబిరాన్ని ముగిం చేందుకు బాలికలు తాము నేర్చుకున్న వాటిని ప్రదర్శించి పాల్గొన్నందుకు ధృవీకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం లో భవాని, విద్య, లీల, క్రిస్టియన్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలిపై అసభ్యంగా ప్రవర్తించే ఎస్ఓలపై చర్యలు తీసుకోవాలి



సర్వ శిక్షణ అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్యభట్టుకి వినతిపత్రం అందజేస్తున్న పిఆర్‌టీయూ నాయకులు

**కౌడిపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కెజీబివిలలో పనిచేసే మహిళ ఉపాధ్యాయులపట్ల వికృతధోరనిలో వ్యవహరిస్తున్న ఎస్ఓ లపై చర్యలు తీసుకోవాలని పిఆర్‌టీయూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి అదికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పిఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు సర్వశిక్షణ అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్యభట్టుకు వినతి పత్రంను అందించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రాఫ్ట్, ఆర్ట్, పార్టుటైమ్‌పై నియామకం పొందిన వారికి పది నెలల వేతనంకు బదులుగా 12 నెలల వేతనం చెల్లిస్తూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని మల్లయ్య భట్టుకు విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. కేజీబివి, గురుకుల మహిళ ఉపాధ్యాయులకు సిఎల్‌లు 15కు బదులుగా 27 క్యాజువల్ లీవ్‌లుఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య భట్టుకు కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో పిఆర్‌టీయూ రాష్ట్ర అసోషియన్ అధ్యక్షులు టి. ఓం ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి డా. పర్వత సత్యనారాయణ, మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పీఆర్‌టీయూ సోషల్ మీడియా ఇంచార్జి రవీందర్ గౌదు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధికి శ్రీరామ్ యూత్ విరాళం

**అల్లాదుర్గం, మార్చి 21, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని అతిపురాతన క్షేత్రమైన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి శ్రీరామ్ యూత్ సభ్యులు గురువారం 21వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ బాధ్యులకు అందచేశారు. అంతకుముందు ఆల యంలో యూత్ సభ్యులు అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామ్ యూత్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దుర్గయ్య, బాధ్యులు రమేష్, కళాయి సంతోష్, సతీష్, గోపాలకృష్ణ, ఏ శ్రావణ్ కుమార్, కే సిద్దన్న, ఏ బేతయ్య, జె నరసింహులు, సతీష్‌కుమార్, జి సురేష్ కుమార్, జే భూమిరెడ్డి, బి రమేష్, ఎస్ శంకర్, ఎస్ నారాయణ, ఎస్ సంతోష్ కుమార్, కే వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## తంప్లూర్‌లో మహిళ దారుణ హత్య

**టేక్మాల్, మార్చి 21, ప్రభాతవార్త:** మహిళ ముఖంపై పొడిచి దారుణంగా హత్యచేసిన సంఘటన టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తంప్లూర్ గ్రామంలో వెలుగు చూసింది. గ్రామస్తుల కథనం ప్రకారం...తంప్లూర్ గ్రామానికి చెందిన దుబ్బగళ్ల సంగమ్మ(56)ను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి ఇంట్లోకి చొరబడి ముఖంపై దారుణంగా పొడిచి చంపినట్లు తెలుస్తుంది. గురువారం సంగమ్మ ఇంటి నుంచి బయటకు రాక పోవడంతో ఇరుగు పొరుగు వచ్చి అమె ఇంటి వెనకాల ఉన్న మరో తలుపులను పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడ గా ముఖంపై రక్తపు గాయాలతో విగతజీవురాలై కనిపించిదన్నారు. విషయం తెలియడంతో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, టేక్మాల్ ఎస్ఐ మురళితో క్లూస్ టీం, డాగ్‌స్కాడ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు జరుతున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి కొడుకు నాగరాజ్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశారు. మహిళ హత్యపై సమగ్ర విచారణ జరుపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.